తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
శుక్రవారం
10 అక్టోబర్ 2025
పేజీలు : 08

## న్యాయస్థానం సాక్షిగా
# బీసీలకు డోఖా

- బిసి రిజర్వేషన్ ఆపింది బిజేపి
- కోర్టులో మోకాలడ్డిన బిఆర్ఎస్
- కోర్టుతీర్పు బీసీల జీవితాల్లో చీకటిరోజు
- ఎన్నికల నోటిఫికేషన్ వచ్చినతర్వాత కోర్టు స్టే ఇవ్వడం సరైంది కాదు
- జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు



**మహబూబాబాద్ బ్యూరో, అక్టోబర్ 09 (జనం సాక్షి):** న్యాయస్థానం సాక్షిగా బిసిలకు డోఖా జరిగిందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు విచారం వ్యక్తంచేశారు. జీవో 9పై కోర్టు స్టే ఇవ్వడం పట్ల తీవ్ర మనోవేదనకు గురైనట్లు ఓ ప్రకటనలో తెలిపారు. కామారెడ్డి బిసి డిక్లరేషన్ కు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో చేసిన ప్రయత్నం బూడిదలో పోసిన పన్నీరైందని అసహనం వ్యక్తంచేశారు. కులగణ, శాసనసభ చట్టబద్దతతో జీవో 9 ద్వారా గవర్నర్ కు పంపించారన్నారు. బిసి రిజర్వేషన్లు ఆపింది బీజేపీ అయితే కోర్టులో కేసులు వేసి మోకాలడ్డింది బీఆర్ అని దుయ్యబట్టారు. 42% బిసి రిజర్వేషన్ల కోసం ప్రభుత్వం పకడ్బందీగా ముందుకు పోయినా బిసిలకు న్యాయం జరగక పోవడం దారుణమని వాపోయారు. ఈ విషయంలో న్యాయస్థానాలపై ప్రజలకు విశ్వాసం సన్నగిల్లుతోందని అన్నారు. కోర్టు తీర్పుతో బిసిలు తీవ్ర నిరాశనిస్పృహలకు లోనయ్యారని అన్నారు. జనాభాలో సగానికిపైగా ఉన్న బిసిలు తీవ్ర దోపిడీకి, అన్యాయానికి గురవుతున్నారని పేర్కొన్నారు. నేటి కోర్టుతీర్పు బిసిల జీవితాల్లో చీకటి రోజని వ్యాఖ్యానించారు. బిసిలు తమ హక్కుల సాధనలో పోరాటాన్ని మున్ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

# పంట చేలో గంజాయి సాగు

- 160 గంజాయి మొక్కలు స్వాధీనం
- బహిరంగ మార్కెట్లో 16 లక్షల విలువ



**ఆదిలాబాద్ ప్రతినిధి (జనంసాక్షి) :** జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ జిల్లాలో గంజాయిపై ఉక్కు పాదం మోపుతున్నప్పటికి కొంతమంది అక్రమార్కులు భయపడకుండా యదేచ్ఛగా గంజాయిని సాగు చేస్తున్నారు. గురువారం ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో అనోద గ్రామం లో పంటచేళ్లలో 160 గంజాయి మొక్కలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వెంటనే పోలీసులు ఆ ప్రాంతానికి వెళ్లి పరిస్థితిని సమీక్షించారు. అనంతరం ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ లో డీఎస్పీ జీవన్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు.

వార్త మెయిన్ 7లో

## వరంగల్ నగర సమగ్రాభివృద్ధికి
# ముఖ్యమంత్రి సంపూర్ణ సహకారం

- న్యూఢిల్లీలో ఇక్లి సౌత్ ఏసియా, ఎన్ఐయుఏ సంయుక్త ఆధ్వర్యంలో ఆరైస్ సిటీస్ కార్యక్రమం
- నగరం తరపున ప్రాతినిధ్యం వహించిన మేయర్

వార్త మెయిన్ 7లో




## తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ స్ఫూర్తితో.
# బీసీ ఉద్యమాన్ని ఉద్ధృతం చేద్దాం

- బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలి.
- బీసీ'లకు 42% రిజర్వేషన్ జీవో గాలిలో దీపం.!
- ఇది బీసీ'ల ఆత్మగౌరవ పోరాటం
- మెపా ములుగు జిల్లా అధ్యక్షుడు అచ్చునూరి కిషన్ ముదిరాజ్




**ములుగు ప్రతినిధి, అక్టోబర్ 09(జనంసాక్షి) :** జిల్లా కేంద్రంలో'ని మెపా (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రోఫెషినల్ అసోసియేషన్) జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మెపా ములుగు జిల్లా అధ్యక్షుడు అచ్చునూరి కిషన్ ముదిరాజ్. మాట్లాడుతూ, బీసీలకు జీవో ద్వారా కాకుండా చట్టబద్ధత కల్పించాకే బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు కామారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చిందని, కానీ ఇప్పుడెందుకు చట్టబద్ధత కల్పించడం లేదు అని ప్రశ్నించారు. బీసీ బిల్లు కు చట్టసభల్లో ఆమోదం తెలిపిన, గవర్నర్ వద్ద పెండింగ్లో ఉండగా జీవో ఎందుకు తెచ్చారని, ఇప్పుడు హైకోర్టు కూడా ఇదే ప్రశ్న అడుగుతుందని పేర్కొన్నారు. ఈ వ్యవహారం అంతా బీహార్ ఎన్నికల్లో గట్టెక్కెందకు, తెలంగాణ బీసీ సమాజాన్ని మోసం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆడుతున్న డ్రామ అని అర్థం చేసుకోవచ్చును. బీసీ లకు 42% శాతం జీవో అనేది గాలిలో దీపమే అని, ఇది ఎన్ని రోజులు నిలకడగా ఉండదని, మహారాష్ట్ర పరిస్థితులే ఇక్కడ నెలకొట్టే దానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నే పూర్తి బాధ్యత వహించి, ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి, బీసీ సమాజానికి బహిరంగ క్షమాపణ

## కురుమలకు అవకాశం
# కల్పించండి

- జెడ్పిటిసి, ఎంపీటీసీ స్థానాలకు అవకాశం కల్పించండి
- కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు చీర అశోక్
- ఎమ్మెల్యే మురళి నాయక్, జిల్లా అధ్యక్షుడు భరత్ చందర్ రెడ్డికి వినతిపత్రం అందజేత



**గూడూరు, అక్టోబర్ 09 (జనంసాక్షి) :** స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీలో కురుమ సంఘం నాయకులకు అవకాశాలు కల్పించాలని కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు చీర అశోక్ అన్నారు.గురువారం కురుమ సంఘం ఆధ్వర్యంలో మానుకోట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్, జిల్లా అధ్యక్షులు భరత్ చందర్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలో కురుమ సంఘం సామాజిక వర్గానికి చెందిన ఓటర్లు 30 వేలకు పైచీలుకు ఉంటారని, మా కురుమ సంఘం నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ చేసే కార్యక్రమాలలో మా నాయకులు కార్యకర్తలు క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారని, స్థానిక సంస్థల ఎన్నికలలో మా సంఘం నాయకులు పోటీ చేయడానికి ముందుకు వస్తున్నారని, గూడూరు మండలము రిజర్వేషన్ ప్రకారం బిసి ఉన్నందున మా కురుమ సంఘం నాయకులకు జడ్పిటిసి ఎంపిటిసి స్థానాలకు అవకాశం కల్పించాలని చీర అశోక్ అన్నారు.ఈకార్యక్రమంలో కుండే కిషన్, మండల ఉపేందర్,కోరే దేవేందర్, కోరే కుమారస్వామి, పోతారాజు రవి, తదితరులు పాల్గొన్నారు.

## ఖైదీలు తమ హక్కులను వినియోగించుకోవాలి

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ



**మహబూబాబాద్ బ్యూరో, అక్టోబర్ 09 (జనం సాక్షి):**జిల్లా కేంద్రంలోని సబ్ జైలును జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ నిన్న సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జైలులో న్యాయ సహాయ కేంద్రాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కేంద్రం ద్వారా అందే ఉచిత న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. విచారణ ఎదుర్కొంటున్న ముద్దాయిలు నేరస్తులు కారని, వారి నేరం రుజువైన తర్వాత మాత్రమే వారిని నేరస్తులుగా పరిగణిస్తారన్నారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఇటీవల రూపొందించిన స్పృహ పథకం ద్వారా జైలులో ఉన్న ముద్దాయిలకు సంబంధించిన కుటుంబీకులు ఏదైనా సమస్యలు ఎదుర్కొంటున్నట్లయితే న్యాయ సేవాధికార సంస్థ ద్వారా సహాయం అందిస్తామన్నారు. జైలులో ఉండి కోర్టు కేసుల విచారణ ఎదుర్కొంటున్న ముద్దాయిలు ధైర్యంగా ఉండి తమ నిర్దోషిత్వాన్ని రుజువు చేసుకో వాలని, అవసరమైతే ఉచిత న్యాయ సహాయాన్ని పొందాలని ఆయన సూచించారు. జైలులో ఖైదీలకు అందుతున్న సౌకర్యాలను జైలు సూపరిండెంట్ మల్లెల శ్రీనివాసుని అడిగి తెలుసుకున్నారు.

## బిజెపిలోకి భారీ చేరికలు



**ఆత్మకూరు,సెప్టెంబర్ 9 (జనం సాక్షి):**గురువారం రోజు ఆత్మకూరు మండలంలోని పెద్దాపూర్ గ్రామం నుండి సిపిఎం,బి ఆర్ ఎస్ పార్టీలకు చెందిన కుక్కమూడి రవీందర్,కుక్కమూడి కుమారస్వామి నరేంద్రమోదీ పరిపాలన పట్ల కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులై బిజెపిలోకి చేరడం జరిగింది . వారికి భారతీయ జనతా పార్టీ కండువాలు కప్పి బిజెపిలోకి ఆహ్వానించిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి ఆత్మకూరు మండల పార్టీ అధ్యక్షులు జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ గట్టు వేణు గౌడ్, మాజీ జడ్పీటీసీ టీంగిలికారి సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి బయ్య పైడి, రవ్వ శివప్రసాద్, మాజీ మండల అధ్యక్షులు బలవంతుల రాజు, ఇర్సడ్ల సదానందం, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు సముద్రాల రవి, ముద్దెర గోపాల్, కోడెపాక రాజు, కొమ్ముల ప్రవీణ్, నకినబోయిన రమేష్, బత్తిని వీరస్వామి, మండల ఉపాధ్యక్షులు పూజారి రవి, బీజేవైఎం అధ్యక్షులు ప్రదీప్ రెడ్డి, బత్తిని రాజశేఖర్, గోనె రాజ్ కుమార్, నాకతీ నామాని ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో బీఆర్ఎస్ గాలి :పలువురు బీఆర్ఎస్‌లో చేరిక



**పాలకుర్తి, అక్టోబర్ 09 (జనంసాక్షి)** రాష్ట్రంలో బీఆర్ఎస్ గాలి వీస్తుందని, వచ్చే ఎన్నికల్లో అత్యధిక స్థానాలను గెలుచుకుంటుందని. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా బాకీ కార్డు వాల్ పోస్టర్లు కార్యకర్తలు, నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో 420 హామీలతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఒక్కటి కూడా అమలు చేయలేదని విమర్శించారు. ముఖ్యంగా కళ్యాణలక్ష్మీతో పాటు తులం బంగారం, మహిళలకు రూ.2500 నగదు. దివ్యాంగులకు నెలకు రూ.6 వేలు చొప్పున పింఛన్ బాకీ ఉన్నారని అన్నారు అదే విదంగా పదేళ్ల తర్వాత యూరియా కొరత ఏర్పడడంతో రైతులు నిద్రహారాలు మాని క్యూలైన్లో నిలుచున్న పరిస్థితి ఉం దన్నారు. ఉపాది కూలీలకు ఆటో కార్మికులకు ఏడాదికి రూ.12 వేలు, ఇలా అనేక అమలు కాని ఉపాధి కూలీలకు ఆటో కార్మికులకు ఏడాదికి రూ.12 వేలు, ఇలా అనేక అమలు కాని హామీలిచ్చి ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ గద్దెనెక్కిందన్నారు. ప్రభుత్వం వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగట్టాలని అన్నారు. ఇప్పుడు బీఆర్ఎస్ గాలి వీస్తుందని స్థానిక సంస్థల ఎన్నికల్లో కష్టపడి పని చేస్తే అన్ని సీట్లు విజయం సాధిస్తామన్నారు. నియోజకవర్గంలో దయాకర్రావును ఎందుకు ఓడగొట్టామని ప్రజలు బాదపడుతున్నారని అన్నారు. మళ్లీ ప్రజలు బాగా ఆలోచిస్తున్నారని, పోటీ చేసే ప్రతి బీఆర్ఎస్ అభ్యర్థి గెలుస్తారని అన్నారు. అనంతరం మం డలంలోని లక్ష్మీనారాయణపురం, బీక్యానాయక్ పెద్దతండాకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు దయాకర్రావు సమక్షంలో బీఅర్ఎస్లో చేరగా గులాబి కుండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సమావేశంలో నాయకులు పసునూరి నవీన్, నల్ల నాగిరెడ్డి, పుస్కూరి శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు.

## హైకోర్టు స్టేకు కాంగ్రెస్ ప్రభుత్వమే కారణం -వెంటనే సుప్రీంకోర్టుకు వెళ్లాలి



**తొర్రూరు, అక్టోబర్ 9 (జనం సాక్షి)**రాజకీయ స్వలాభం కోసం బీసీల హక్కులను పణంగా పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం అని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్ ఆరోపించారు.ఈరోజు తొర్రూరు లో స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూబీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 9పై తెలంగాణ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడంతో బీసీ రిజర్వేషన్లపై స్టే విధించడం పట్ల.. కాంగ్రెస్ ప్రభుత్వమే పూర్తిగా బాధ్యత వహించాల్సి ఉంటుందని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్ తెలిపారు. చిత్తశుద్ధి లేకుండా వ్యవహరించిన కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యమే ఈరోజు ఓబీసీలు ఎదుర్కొంటున్న దురవస్థకు కారణమని తెలిపారు. బీసీలకు న్యాయం జరిగేలా కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే సుప్రీంకోర్టుకు వెళ్లి, న్యాయపరమైన లొసుగులను సరిచేసుకోవాలని బిజెపి డిమాండ్ చేస్తోందని ఆయన తెలిపారు.ఆగస్టు 31న అసెంబ్లీ ఆమోదించిన బిల్లును గవర్నర్‌కు పంపినప్పటికీ, గవర్నర్ నిర్ణయం తీసుకోవడానికి ఉన్న మూడు నెలల గడువు ముగియకముందే ప్రభుత్వం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసిందని విమర్శించారు. దేశ అత్యున్నత న్యాయస్థానం గవర్నర్‌కు పంపిన బిల్లులపై మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని స్పష్టంగా పేర్కొన్నప్పటికీ, ఆ గడువు పూర్తికాకముందే ప్రభుత్వం తొందరపడి ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయడం చట్టవిరుద్ధమని పేర్కొన్నారు.బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా రాజకీయ ప్రయోజనాల కోసమే వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించి చట్టపరమైన లొసుగులను సరిదిద్దుకోవాలని ఆయన సూచించారు. ప్రతీ అంశాన్ని రాజకీయ కోణంలో మాత్రమే చూసి, కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ వర్గాల ప్రయోజనాలను తీవ్రంగా దెబ్బతీస్తోందని తెలిపారు. తమ తప్పులను కప్పిపుచ్చుకునేందుకు "బిజెపి అడ్డుకుంటోంది" అనే దుష్ప్రచారం చేస్తున్నారని, కానీ ఈ రాష్ట్ర ప్రభుత్వానికి చట్టపరమైన అవగాహన లేదా ఆలోచనల స్పష్టత లేదని విమర్శించారు.భారతీయ జనతా పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు పూర్తిగా మద్దతు ఇస్తూ దానికి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే సుప్రీం కోర్టుకు వెళ్లి బీసీ రిజర్వేషన్లపై చట్టపరమైన సవరణలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బిల్లులు తెచ్చి, డిక్లరేషన్లు, ఆర్డినెన్స్ సవరణలు.. ఇలా న్యాయ పరంగా చెల్లుబాటు కాని విధానాలతో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధి లేని, చట్టపరంగా తప్పుడు నిర్ణయాలతో బీసీల హక్కులను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుందని మండిపడ్డారు. హైకోర్టులో వచ్చిన ఈ ఫలితానికి రాష్ట్ర ప్రభుత్వమే పూర్తిగా బాధ్యత వహించాలన్నారు.బీసీలకు న్యాయం జరిగేలా కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే సుప్రీంకోర్టుకు వెళ్లాలని బిజెపి డిమాండ్ చేస్తోందని ఆయన తెలిపారు.మధ్యప్రదేశ్‌లో 57 శాతం రిజర్వేషన్ల కోసం బిజెపి ప్రభుత్వం సుప్రీంకోర్టులో పోరాడుతోందని, కాబట్టి బిజెపి రిజర్వేషన్లకు మద్ద తుగా నిలుస్తోందని వివరిం చారు. కానీ తెలంగాణలో కాంగ్రెస్ సర్కారు కేవలం ఓట్ల కోసం, రాజకీయ స్వలాభం కోసం బీసీలకు అన్యాయం చేస్తోందని తీవ్రంగా విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలనే చిత్తశుద్ధి కాంగ్రెస్ ప్రభుత్వానికి అసలే లేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి బీసీల పట్ల, వారి సాధికారత పట్ల నిజమైన చిత్తశుద్ధి లేదని అన్నారు. అసలు బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూ హైకోర్టులో పిటిషన్లు వేసినవారే కాంగ్రెస్ పార్టీకి చెందినవారని ఆరోపించారు.

## యువతకు ధూమపానం వల్ల కలిగే అనారోగ్య సమస్యలపై అవగాహన

### జిల్లా వైద్యాధికారి డాక్టర్ గోపాలరావు



**ములుగు ప్రతినిధి,అక్టోబర్ 09(జనంసాక్షి).**ఆరోగ్యం మరియు కుటుంబ సంక్షేమ కమిషనర్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం, ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ జనరల్ ఆస్పటల్ నుండి ములుగు బస్ స్టాండ్ వరకు నిర్వహించిన ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ, నేషనల్ టుబాకో ఫ్రీ యూత్ క్యాంపెయిన్ 3.0 లో భాగంగా అక్టోబర్ 9వ తేదీ నుండి 60 రోజుల వరకు గ్రామాలలో యువత పొగాకు వాడకాన్ని విడిచి పెట్టడానికి అవగాహన కల్పించాలని లక్ష్యంతో దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, యువతను ధూమపానం వైపుకు మరలకుండా చైతన్య పరచడమే ర్యాలీ ఉద్దేశమని గ్రామాలలో యువతకు విద్యార్థులకు ధూమపానం వల్ల కలిగే అనారోగ్య సమస్యలపై అవగాహన కార్యక్రమాలు ఆరోగ్య సిబ్బంది నిర్వహించాలని తెలిపారు. పొగాకు తాగేవారికి ఎంత హానికరమో, వారీ చుట్టూ ఉన్న వారు పొగ పీల్చడం కూడా అంతే నష్టాన్ని కలిగిస్తు దని, పొగాకులో నికోటిన్ అనే పదార్థం ధూమపానానికి బానిసలుగా మారుస్తుందని, పొగాకు తాగడం వలన ఊపిరితిత్తులు గుండెకు సంబంధించిన జబ్బులు ఓరల్ క్యాన్సర్ ఊపిరితిత్తుల క్యాన్సర్ రక్తపోటు పాదాలు కుళ్లి పోవడం పిల్లలు పుట్టకపోవడం వంటి సమస్యలు వస్తాయని ఆడవారు పొగ తాగితే వారికి పిల్లలు తక్కువ బరువుతో పుట్టడం గర్భాశయ క్యాన్సర్ మధుమేహము మొదలగు ఆరోగ్య సమస్యలు వస్తాయని తెలిపారు. అటు తరువాత జిల్లా అసంక్రమిక వ్యాధుల నియంత్రణ అధికారి డాక్టర్ పవన్ కుమార్ మాట్లాడుతూ, మనదేశంలో ప్రతి సంవత్సరం దాదాపు పది లక్షల మంది ధూమపాన సమస్యలతో చనిపోతున్నారని ప్రతిరోజు 2200 మంది క్యాన్సర్ సమస్యలతో చనిపోతున్నారని దేశంలో కేంద్రంతో సంబంధించిన మరణాలలో 90% పొగకు సేవించడం వల్లే సంభవిస్తున్నాయని వివరించారు. అనంతరం వైద్య సిబ్బంది నోటోబాకో మీద ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ఆర్ఎంఓ ప్రవీణ్ రెడ్డి, జిల్లా తల్లి ఆరోగ్యం మరియు పోషకాహార జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రీకాంత్, కీటక జనిత నియంత్రణ జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ చంద్రకాంత్, డెమో సంపత్, డిపిఎమ్ సాంబయ్య, కమ్యూనిటీ హెల్త్ ఆఫర్స్ దుర్గారావు, శ్రీనివాస్, ఎన్సిడి కోఆర్డినేటర్స్ వెంకటరెడ్డి, భూపాల్ రెడ్డి, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్, సూపర్వైజర్ దేవమ్మ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రాయినిగూడెం వెంకటాపూర్ ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిజెఐపై దాడికి నిరసనగా ధర్నా



**చిట్యాల, అక్టోబర్ 9 (జనంసాక్షి)**సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయిపై న్యాయవాది రాకేష్ కిషోర్ దాడికి నిరసనగా మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య హాజరై మాట్లాడారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయిపై న్యాయవాది రాకేష్ కిషోర్ దాడి చేయడం హేయనీయమైన చర్య అని అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనలు ,ఆశయాలు సిద్ధాంతాలతో ఆయన తీర్పులు ఇస్తున్న క్రమంలో ఆయన పై కావాలని దాడి చేయడం అంటే పార్లమెంటుపై దాడి చేసినదిగా భావిస్తున్నామన్నారు. లాయర్ రాకేష్ కిషోర్ ను కోర్టు నుండి శాశ్వతంగా బహిష్కరించి అతనిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దాసారపు చేరాలు, గిన్నారపు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోపాటు విజ్ఞాన సామాజిక విలువలు పెంపెంపొందించుకోవాలి



**జనం సాక్షి నెక్కొండ**నెక్కొండ మండల కేంద్రంలోని మోటివేషనల్ స్పీకర్ కజాంపురం దామోదర్విద్యార్థులు విద్యతోపాటు సమకాలీన సామాజిక విలువలు, శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని మోటివేషనల్ స్పీకర్ కజాంపురం దామోదర్ అన్నారు. గురువారం రోజు నెక్కొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఏర్పాటుచేసిన 'సంస్కార వికాస శిక్షణ' కార్యక్రమంలో వారు మాట్లాడుతూ . కళాశాల స్థాయిలో సమాజం తల్లిదండ్రులు, గురువులు.. హర్షించని అసాంఘిక కార్యక్రమాలవైపు పోకూడదని, విద్యార్థులు విద్యపట్ల ఆసక్తిపెంచుకోవాలని, అన్నారు. ఉద్వేగభరితమైన ఆలోచనలు కలిగే ఈ వయస్సులో సరియైన దిశలో మళ్లించాలని, అందుకోసం మనం గొప్పగొప్ప శాస్త్రవేత్తల, తత్వవేత్తల జీవితాలను చదివి స్ఫూర్తిని పొందాలని అన్నారు. పేదరికపు భావదాస్యంనుండి ఉన్నతస్థితివైపు ఎదగాలనే దృష్టికోణం విద్యార్థులకు ఉండాలని, ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని అందుకనుగుణంగా దైనందిన చర్యలను, అలవాట్లను మార్చుకొని ఎదగాలని అన్నారు. ఉన్నతంగా ఎదగాలంటే ఉన్నతమైన ఆలోచనలు చేయాలని సూచించారు. అత్యంతవిలువైన చదువును నిర్లక్ష్యం చేయకుండా శ్రద్ధ కనబరుస్తూ గమ్యంవైపు సాగాలని అన్నారు. “లెండి, మెల్కోండి, గమ్యం చేరేదాకా విషమించకండి” అని చెప్పిన స్వామి వివేకానదుని బోధనలు ఆచరణీమని అన్నారు. కార్యక్రమానికి అధ్యక్షతవహించిన దామెర నర్సయ్య (రిటైర్డ్ డి.ఎస్.పి) మాట్లాడుతూ దిన దినం మన విలువలను పెంచుకునేవిధంగా మన ఆలోచనలు ఉండాలని, తగ్గిపోయేవిధంగా ఉండకూడదని, తల్లిదండ్రులు గర్వించేలా ఎదగాలని అన్నారు. 'సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్' హనుమకొండ వారు నిర్వహించిన ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ కరుణా, అధ్యక్షతవహించగా సంస్థ కార్యదర్శి తేరాల యుగంధర్, కళాశాల అధ్యాపకులు పి. శారద, పి. ఆనందం, డా. వి. ప్రభాకర్, పి. రంజిత్ కుమార్, పెండ్లి అశోక్ కుమార్, వై. సంపత్, పి. ఉమారని, వి. శ్రీలత, కె. భీమేందర్ విద్యార్థులు పాల్గొన్నారు.

# పెద్దవంగర లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంగన్వాడి విద్యార్థులకు అక్షరాభ్యాసం





**పెద్దవంగర అక్టోబర్ 09(జనం సాక్షి)** స్థానిక లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో అంగన్వాడి విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమంతో పాటు పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు .స్థానిక లైన్స్ క్లబ్ అధ్యక్షులు తంగళ్ళపల్లి మల్లికార్జున చారి సరస్వతి దేవి పుణ్యక్షేత్రమైన బాసర దేవాలయంలో పూజలు చేసి తీసుకొచ్చినటువంటి పలకలను అంగన్వాడి విద్యార్థులకు అందజేశారు.అదేవిధంగా పోషణ మాసం కార్యక్రమం యొక్క ఉపయోగాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జెడ్సి చిదిరాల నవీన్ , దామెర సరేష్, ముఖ్య అతిథులుగా పాల్గొని .అంగన్వాడి ఉద్యోగ బృందం మరియు విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు అయ్యగారి సమక్షంలో పిల్లలకు అక్షరాభ్యాసాన్ని చేయించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దవంగర ప్రతినిధులు ఎడవల్లి మధుసూదన్ రెడ్డి, ముత్తినేని శ్రీను, కేసరబోయిన సుభాష్ , జలగం సతీష్, అంగన్వాడి ఏసీడీపీఓ విజయ లక్ష్మీ , సూపర్వైజర్స్ శోభా, శ్రీదేవి, సునీత, అంగన్వాడి ,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# భారత్ వికాస్ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ బృందగీతల పోటీలు



**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 9( జనం సాక్షి)** విద్యార్థులలో దేశభక్తిని పెంపొందిస్తూ వారిని సంస్కారవంతులుగా తీర్చిదిద్దేందుకు భారత్ వికాస్ పనిచేస్తున్న కృషి అభినందనీయమని, వరంగల్ జిల్లా విద్యాశాఖది కారి బి రంగయ్య నాయుడు అన్నారు. భారత్ వికాస్ పరిషత్ ఓరుగల్లు శాఖ ఆధ్వర్యంలో గురువారం జాతీయ బృంద గానాల పోటీలు వరంగల్ దేశాయిపేట రోడ్ లోని నాగార్జున ప్రైమ్ స్కూల్ లో జరిగినవి. ఈ సందర్భంగా జరిగిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా హాజరైన అయన మాట్లాడుతూ, నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు విద్యతోపాటు, వివిధ రంగాలలో పరిణితి సాధించాలని అన్నారు. బి వి పి వరంగల్ శాఖ అధ్యక్షుడు డా. సుధీర్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం ప్రారంభంలో ముఖ్యఅతిథిగా హాజరైన బివిపి రాష్ట్ర కార్యదర్శి శివరామకృష్ణ మాట్లాడుతూ, భారత్ వికాస్ పరిషత్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 23 బ్రాంచీలు వెయ్యి మంది సభ్యత్వం కలిగి ఉందన్నారు. పేద విద్యార్థులకు స్కాలర్షిప్ లు, రక్తహీనత గల విద్యార్థులకు అనిమియా పరీక్షలు, అంగవైకల్యం గ లవారికి కృత్రిమ ఆయావయవాల పంపిణి, విద్యార్థులకు క్విజ్ పోటీలు, దేశభక్తి పోటీలు లాంటి సేవ కార్యక్రమాల ను తాము నిర్వహిస్తున్నట్లు శివరామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిధులుగా హాజరైన బివిపి బృందగీతాల కన్వీనర్ యన్ సదశివ రెడ్డి, బివిపి జిల్లా కోఆర్డినేటర్ ప్రో. గుర్రపు దామోదర్, వరంగల్ జిల్లా వడప్ప అధ్యక్షులు ఆడెపు శ్యామ్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ పోటీలలో 4 ప్రభుత్వ పాఠశాలలు 10 ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 160 విద్యార్థులు పాల్గొన్నారు. న్యాయ నిర్ణేతలుగా నితీష్ చంద్ర, డాక్టర్ కీర్తి సతీష్ కుమార్, ఏ మోహన్ రావు లు వ్యవహరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో బి వి పి భాద్యులు కే సత్యనారాయణ, వెంకట్ రెడ్డి, వి సి రామారావు, చంచల్ అగర్వాల్, కమలా మనోహర్, నాగార్జున కరస్పాండెంట్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.విజేతల వివరాలు :- హిందీ సంస్కృతి విభాగంలో ప్రథమ నాగార్జున ప్రైమ్ స్కూల్, ద్వితీయ ఆక్స్ఫర్డ్ హై స్కూల్, తృతీయ సెంట్ పీటర్ పబ్లిక్ స్కూల్, కన్సోలేషన్ మర్కాజి స్కూల్ గెలుచుకున్నారు. ప్రాంతీయ భాష జానపద విభాగంలో ప్రథమ నాగార్జున నాగార్జున ప్రైమ్ స్కూల్, ద్వితీయ ఆక్స్ఫర్డ్ హైస్కూల్, తృతీయ శారద హై స్కూల్, కన్సోలేషన్ సరస్వతీ విద్యాలయం గెలుచుకున్నారు.

# ప్రభుత్వ పథకాలను విస్తృతం చేయాలి



**పాలకుర్తి, అక్టోబర్ 09(జనంసాక్షి)** రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను విస్తృత ప్రచారం చేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ అన్నారు. గురువారం మం డలంలోని పెద్దతండా (బీ) గ్రామ శివారులోని దుబ్బతండాలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన హాజరై మాట్లాడారు. స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి కృషితో ఇప్పటి వరకు నిరుపేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేశారని తెలిపారు. బడుగు, బలహీనవర్గాల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నట్లు తెలిపారు. సన్నబియ్యం. ఉచిత బస్సు ప్రయాణం, పంట రుణాల మాపీ లాంటి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. సమావేశంలో నాయకులు మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, మాజీ సర్పంచు పోగు శ్రీనివాస్, రవి ఉన్నారు.

## స్వచ్ఛందంగా 27వ సారి రక్తదానం చేసిన పోలపల్లి రంజిత్ రెడ్డి




**స్టేషన్ ఘన్పూర్, అక్టోబర్ 09 ( జనం సాక్షి )** :హనంకొండ లోని రెడ్ క్రాస్ సొసైటీ లో చిల్పూర్ మండ లంలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పోలేపల్లి రంజిత్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా 27 వ సారి రక్త దానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా పోలేపల్లి రంజిత్ రెడ్డి మాట్లాడుతూతన పుట్టిన రోజు సందర్భంగా స్వచ్ఛందంగా 27 వ సారి రక్తదానం చేయడం జరిగింది అన్నారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని అందుకే రక్తదానం చేయ డం జరిగింది అన్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని కోరారు.ప్రతి ఒక్కరు ఇచ్చే రక్తం ఎందరో ప్రాణాలు నిలబెడుతుందన్నారు.సేవచేయాలనే లక్ష్యంతో ప్రతి సంవ త్సరం లాగానే ఈ సంవత్సరం కూడా రక్తదానం చేయ డం జరిగింది అన్నారు.

# పొగాకు గుట్కా వినియోగం వల్ల వచ్చే వ్యాధుల పై ప్రజలకు అవగాహన:డాక్టర్ హరిణి

**మహదేవపూర్: అక్టోబర్ 9 (జనంసాక్షి)** పొగాకు తో కూడినటువంటి సిగిరెట్ బీడీ చుట్ట తంబాకు గుట్కా వంటి వాటికి దూరంగా ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని పొగాకు వినియోగం వల్ల ప్రజలకు వచ్చే వ్యాధుల గురించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని హరిణి గురువారం రోజున బ్రాహ్మణపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం పరిధిలోని మహదేవపూర్ మండల కేంద్రంలో పాత అంగడి బజార్ ఆవరణలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ హరిణి మాట్లాడుతూ . పొగాకు తో కూడినటువంటి సిగిరెట్. బీడీ . గుట్కా. చుట్ట . తంబాకు వినియోగం వలన క్యాన్సర్. గుండె జబ్బులు. శ్వాస సంబంధించిన జబ్బులు. వస్తాయని వ్యాధుల నుండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హరిణి. హెల్త్ అసిస్టెంట్ అడపరాజ రమణయ్య. ఏఎన్ఎం వెంకటమ్మ ఆశా కార్యకర్తలు మాధవి. రుద్ర. ప్రజలు పాల్గొన్నారు.



## కంటి చూపు చాలా ముఖ్యం



**బచ్చన్నపేట అక్టోబర్ 9 ( జనం సాక్షి):** కం టి చూపు చాలా ముఖ్యమని కంటి చూపు విషయంలో అతి జాగ్రత్తలు పాటించాలని బచ్చన్నపేట మండల ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ శ్రీనివాస్. కంటి డాక్టర్ డాక్టర్ అరుణ కుమారి అన్నారు. గురువారం మండలంలోని ఆస్పత్రిలో 26వ ప్రపంచ దృష్టి దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనిషి అవయవాలలో కం టి చూపు ప్రధానమైందని ఆకుకూరలు. క్యారెట్. కూరగాయలు తీసుకోవాలని పాలను క్రమం తప్పకుండా వాడలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు దీప్తి. రాములు. సిద్ధి నర్సింగ్ సిబ్బంది. పారా మెడికల్సిబ్బంది.ఫార్మసిస్ట్ శ్రీనివాస్ పాల్గొన్నారు

# విద్యార్థులకు ఉపకరణాలు అందజేత



**చిట్యాల, సెప్టెంబర్ 9 (జనంసాక్షి)**మండల కేంద్రంలోని జెడ్ పి హెచ్ ఎస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు దాతల సహాయంతో టై, బ్యాడ్జి, బెల్టులను ఎంఈఓ కోడెపాక రఘుపతి చేతుల మీదుగా అందజేశారు. ఈ మేరకు గురువారం దాతలు పొగళ్ళ మహేందర్ రెడ్డి, దేవ శ్రీధర్, ఉపాధ్యాయుల సహకారంతో అందజేశారు. అనంతరం ఎంఈఓ ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు కష్టంతో కాకుండా, ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు బొమ్మ రాజమౌళి, బుర్ర సదయ్య, కూచనపల్లి శ్రీనివాస్, సూధం సాంబమూర్తి, నీలిమ రెడ్డి, సరళ, కల్పన, విజయలక్ష్మి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## అదనంగా మరో ఉపాధ్యాయున్ని ఏర్పాటు చేయండి

### కలెక్టర్‌కు విజ్ఞప్తి చేసిన బుర్రకాయల గూడెం గ్రామస్థులు



గణపురం అక్టోబర్ 09 (జనం సాక్షి): మండలంలోని బుర్రకాయల గూడెం ప్రభుత్వ పాఠశాలకు అదనంగా మరో ఉపాధ్యాయుడిని నియమిం చాలని గ్రామస్థులు గురువారం కలెక్టర్ రాహుల్ శర్మ కువిజ్ఞప్తి చేశారు. గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు కలెక్టర్ స్పందిస్తూ బుర్రకాయలగూడెం పాఠశాలకు అదనపు ఉపాధ్యాయుడిని నియమించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్థులు పాఠశాలలో ఒక్క ఉపాధ్యాయుడు మాత్రమే ఉన్నారని, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అదనపు ఉపాధ్యాయుడిని నియమించాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ శర్మ విద్యార్థుల సంఖ్య వివరాలు తెలుసుకొని, ప్రస్తుతం 32 మంది విద్యార్థులు ఉన్నారని పేర్కొన్నారు. గతంతో పోలిస్తే విద్యార్థుల సంఖ్య తగ్గిందని తెలిపారు. అదేవిధంగా గ్రామంలో వీధిదీపాలు, పారిశుద్ధ్య పనులు సక్రమంగా లేవని గ్రామస్థులు తెలపగా, చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు.

## 69వ ఎస్‌జిఎఫ్ జోనల్ స్థాయి క్రీడకారులఎంపిక




గణపురం, అక్టోబర్ 09 (జనం సాక్షి): మండలంలోని చెల్పూర్ పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ చెల్పూర్ లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొలువుల అశోక్ ఆధ్వర్యంలో ఎస్ జి ఎఫ్ జోనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబరాజు సమక్షంలో అండర్ 14 అండర్ 17 బాల బాలికలకు క్రీడలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో జిల్లా డివైఎస్ఓ చిర్ర రఘు గౌడ్, ప్రెసిడెంట్ సిరంగి రమేష్ పేట టిఎస్ సెక్రటరీ గట్టికొప్పుల సురేష్ జిల్లా ఎస్జీఎఫ్ సెక్రటరీ జైపాల్ , జోనల్ సెక్రెటరీ విజిత ప్రతాప్, సరిత, వ్యాయామ ఉపాధ్యాయులు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీ కి అండగా ఉండండి

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి

శాయంపేట ,అక్టోబర్ 9 (జనం సాక్షి)రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అండగా ఉండాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. మండలంలోని నేరేడుపల్లి, ప్రగతి సింగారం, వసంతపూర్, గంగిరేణి గూడెం, సూర్య నాయక్ తండ ,అప్పయ్య పల్లి గ్రామాల్లో కాంగ్రెస్ గ్రామ కమిటీ సమావేశాలు నిర్వహించి ,ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో బుచ్చిరెడ్డి మాట్లాడుతూ... రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని ప్రతిపక్ష టిఆర్ఎస్ నాయకుల మాయలో పడొద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు .కార్యకర్తలందరూ సమిష్టి కృషితో పని చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనంతరం బీజేపీ ఓటు చోరీ ఆపాలంటూ ఆయా గ్రామాలలో ఓటు చోరీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి మద్దతుగా ప్రజల నుండి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. టిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరికలుకాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులు అయి ప్రగతి సింగారం గ్రామం నుండి టిఆర్ఎస్ పార్టీకి చెందిన చిలుకల శ్రీను, మాదాపూర్ సతీష్, పిట్టల మహేందర్, ఆధ్వర్యంలో 20 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ లో జాయిన్ అయ్యారని తెలిపారు. వీరికి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మరియు ముఖ్య నాయకులు కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బాసని చంద్ర ప్రకాష్, పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి, చక్రపాణి, రఘుపతి రెడ్డి, అబ్బు ప్రకాశ్ రెడ్డి, నిమ్మల రమేష్ ,కొమ్ముల భాస్కర్ , కొమ్ముల సదానందం, జగన్, హింగే భాస్కర్, శానం కుమారస్వామి, ఆకుతోట సమ్మి రెడ్డి వైద్యుల ఆది రెడ్డి, మోత్కూరు భాస్కర్ ,కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



# నామినేషన్ ప్రక్రియ సజావుగా జరగాలి

### జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి రిజ్వాన్ బాషా షేక్



స్థానిక సంస్థల ఎన్నికలకు నేటినుండి జిల్లా వ్యాప్తంగా నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైంది. జిల్లాలో మొదటి విడతగా ఆరు మండలాల్లో...6 జెడ్పిటిసి, 70 ఎంపిటీసీ స్థానాలకు ఎలక్షన్లు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో.. గురువారం జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి రిజ్వాన్ బాషా షేక్ %ఓజా% కార్యాలయాన్ని, లింగాల ఘనపూర్ ఎంపీడీఓ కార్యాలయాన్ని సందర్శించి... రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నామినేషన్ ప్రక్రియ సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. ముందుగా జడ్పీ కార్యాలయం ని కలెక్టర్ సందర్శించి, జడ్పీటీసీ, ఎంపిటీసీ ఎన్నికలకి సంబంధించి ఈరోజు జరగనున్న నోటిఫికేషన్ విడుదల,నామినేషన్ ప్రక్రియ కై చేసిన ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం లింగాల ఘనపూర్ ఎంపీడీఓ కార్యాలయం కి వెళ్లి నామినేషన్ ప్రక్రియ కోసం చేసిన ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నోటిఫికేషన్ ప్రక్రియ లో భాగం గా నోటీస్ ప్రదర్శించిన విధానాన్ని అలాగే హెల్ప్ డెస్క్ లో విధులు నిర్వర్తిస్తున్న అధికారులకు వారి విధుల పట్ల ఉన్న అవగాహన ను కలెక్టర్ పరిశీలించారు. నామినేషన్ స్వీకరణ సమయం లో ఆర్వో, ఏ ఆర్వో ఏమేమి చెక్ చేయాలో క్షుణ్ణంగా కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మొదటి విడత లో చిల్పూర్, కొడకండ్ల, పాలకుర్తి, స్టేషన్ఘన్పూర్, దేవరోప్పుల, లింగాల గణపురం మండలాల్లో ఎన్నికలు నిర్వహించేందుకు ఈ రోజు నుండి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. మూడు రోజులపాటు నామినేషన్లు స్వీకరిస్తామని చెప్పారు. ఇందుకు తగిన ఏర్పాట్లు చేశామన్నారు. ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని అభ్యర్థులకు ఏమైనా సలహాలు, సందేహాలు ఉంటే అక్కడ సంప్రదించాలని సూచించారు. నామినేషన్ ప్రక్రియ జరిగే ఈ మూడు రోజులు ఉదయం 10.30 గంటల నుండి నుండి సాయంత్రం 5 వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో జడ్పీ సీఈఓ మాధురి షా, డిప్యూటీ %ఎవశీ% సరిత, లింగాల ఘనపూర్ తహసీల్దార్, ఎంపీడీఓ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన సమాజం కోసం అందరూ కృషి చేయాలి

### నీతి అయోగ్ ప్రభరి అధికారి పౌసమి బసు

### బుర్రకాయల గూడెం మోడల్ అంగన్వాడి కేంద్రం సందర్శన




గణపురం, అక్టోబర్ 09 (జనం సాక్షి): ఆరోగ్యవంతమైన సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పోషణలోపంతో బాధపడుతున్న చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని నీతి అయోగ్ ప్రభరి అధికారి పౌసమి బసు అన్నారు. గురువారం గణపురం మండలం బుర్రకాయలగూడెం అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా చిన్నారులు పూల బొకే అందించి ఆమెకు ఘన స్వాగతం పలికారు. చిన్నారులతో ఆప్యాయంగా మాట్లాడుతూ, "మీ పేరేంటి... నాకోసం ఎదురు చూస్తున్నారా?" అంటూ వారిని ఆప్యాయంగా పలకరించారు. అనంతరం ఆమె పోషణ లోపంతో బాధపడుతున్న చిన్నారుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ప్రస్తుతం 140 మంది చిన్నారులు పోషణలోపంతో బాధపడుతున్నారని వారికి తగిన వైద్య శిబిరాలు నిర్వహించి, అవసరమైన పోషకాహారాన్ని అందించాలని సూచించారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అందిస్తున్న బాలామృతం, అలాగే కిశోర బాలికలకు పంపిణీ చేస్తున్న పల్లి, మిల్లెట్ చిక్కీలువివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో మొత్తం 8,550 మంది కిశోర బాలికలకు పల్లి, మిల్లెట్ చిక్కీలు అందిస్తున్నామని అధికారుల నుండి సమాచారం అందుకున్న ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కేంద్రం నిర్వహణ బావుందని సిబ్బందిని అభినందించారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు పోషణ మాసంలో భాగంగా సీమంతాలు చేసి ఆరోగ్య పరిరక్షణ చర్యలు పాటించాలని, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేసుకోవాలని వైద్యుల సలహాలు, సూచనలు పాటిస్తూ సుఖ ప్రసవాలతో పాటు ఆరోగ్య వంతమైన బిడ్డలకు జన్మనివ్వాలని సూచించారు. రేగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిశీల ఈ కార్యక్రమానికి ముందు రేగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఓపి రిజిస్టర్ పరిశీలించారు. ఎలాంటి వ్యాధులకు సేవలకు వస్తున్నారని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆశాలకు ఆశా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాకు విచ్చేసిన ప్రభరి అధికారి పౌసమి బసుకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పూల మొక్కను అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్,జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, సిపిఓ బాబురావు, ఉప వైద్యాధికారి డా శ్రీదేవి, డా ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాకు చేరుకున్న స్థానిక సంస్థల ఎన్నికల సాధారణ, వ్యయ పరిశీలకులు



వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 9 (జనంసాక్షి):స్థానిక ఎన్నికల నేపథ్యంలో వరంగల్ జిల్లాకు సాధారణ పరిశీలకులు శృతి ఓఝా, వ్యయ పరిశీలకులు డి శ్రీనివాస్ లు వరంగల్ జిల్లాలో పర్యటించారు. గురువారం వారికి స్థానిక కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద , అదనపు కలెక్టర్ సంధ్యారాణి పుష్ప గుచ్చాలను అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, నోడల్ అధికారులు, ఎన్నికల సిబ్బంది శిక్షణ , ఎస్ ఎస్ టి, చెక్ పోస్టుల ఏర్పాటు, బ్యాలెట్ బాక్స్ లు, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో సజావుగా పోలింగ్ నిర్వహణకు తీసుకొంటున్న చర్యలు,శాంతి భద్రతలు, ఎన్నికల వ్యయ , తదితర అంశాలపై వివరించారు. జడ్పి సీఈఓ రామిరెడ్డి, డిపిఓ కల్పన, ఎన్నికల నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు చోరికి పాల్పడి అధికారంలోకి వచ్చిన బీజేపీ

## ఆరోపించిన కాంగ్రెస్ నాయకులు



**రామకృష్ణాపూర్, అక్టోబర్ 09(జనంసాక్షి):** ఓటు చోరికి పాల్పడి కేంద్రంలో మూడోసారి బిజెపి అధికారంలోకి వచ్చిందని పట్టణ కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. పుర పరిధిలోని అమ్మగార్డెన్ కమాన్ వద్ద ఓటు చోరీపై గురువారం ప్రజలకు అవగాహన కల్పించి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగ హక్కులను కాలరాస్తూ ఎలక్షన్ కమిషన్ ను తమ గుప్పిట్లో పెట్టుకొని బిజెపి కేంద్రంలో అధికారంలోకి వచ్చిందని తెలిపారు. గత పార్లమెంట్ ఎన్నికల సమయంలో లక్షకు పైగా ఓట్ల చోరీ జరిగినప్పటికీ ఎలక్షన్ కమిషన్ చర్యలు చేపట్టలేదని మండిపడ్డారు. ఒక్కరికి ఒకే ప్రాంతంలో ఒకే ఓటు ఉండాలి కానీ గత ఎన్నికలలో ఓటర్ లిస్టులో భారీ అవకతవకలు జరిగాయని ఆరోపించారు. రాజ్యాంగానికి విరుద్ధంగా జరిగిన ఓటు చోరిపై ప్రజలు అవగాహనతో ఉండాలని, స్థానిక సంస్థల ఎన్నికలు ఈవీఎం ల ద్వారా కాకుండా బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు జరగాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి వొడ్నాల శ్రీనివాస్, నాయకులు అబ్దుల్ అజీజ్, పట్టణ అధ్యక్షులు పల్లె రాజు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రఘునాథ్ రెడ్డి, నాయకులు గాండ్ల సమ్మయ్య, మాజీ ఛైర్మన్ జంగం కళ, వైస్ చైర్మన్ సాగర్ రెడ్డి, సుధాకర్, గోపతి బానేష్, గోపు రాజం, ప్రేమ్ రాజనర్సు, శివ, రమేష్, పాల్గొన్నారు.

# జెడ్పీటీసీ, ఎంపీటీసీ నామినేషన్ల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి




## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**కడెం: అక్టోబర్ 9(జనం సాక్షి)**జిల్లాలో జరుగుతున్న మొదటి విడత జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియను సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు. గురువారం కడెం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... అభ్యర్థులకు సకాలంలో సమాచారం అందించేందుకు హెల్ప్‌డెస్క్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నామినేషన్ దాఖలు ప్రక్రియలో అధికారులు ఖచ్చితంగా సమయపాలన పాటించాలని ఆదేశించారు. ప్రతి రోజు స్వీకరించిన పత్రాలను భద్రపరచి, సంబంధిత రిజిస్టర్లలో నమోదు చేయాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా సాగేందుకు తగిన పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. నామినేషన్లపై రోజువారీ నివేదికలను కలెక్టరేట్‌కు పంపాలని సూచించారు. ఈ పరిశీలనలో జెడ్పీ సీఈవో గోవింద్, డిఆర్డివో విజయలక్ష్మి, తహసిల్దార్ ప్రభాకర్, ఎస్సై సాయికిరణ్ ఎంపీడీఓ అరుణతో పాటు ఎన్నికల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారం కిట్ల పంపిణీ

**లక్షెట్టిపేట అక్టోబర్ 09 జనం సాక్షి**టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా వెంకట్రావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని15 మంది క్షయ వ్యాధిగ్రస్తులకు గురువారం నాడు వెంకట్రావుపేట లో పౌష్టికాహారం కిట్లను పంపిణీ చేసినట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సతీష్ కుమార్ తెలిపారు. మంచిర్యాల జిల్లా టీబీ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సుధాకర్ నాయక్ ఆదేశాల మేరకు బ్రోస్ (%BROWS - NGO%) అనే స్వచ్ఛంద సంస్థ అందజేస్తున్న నిత్యావసర సరుకులతో కూడిన కిట్ లను ఎంపిక చేసిన లబ్దిదారులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే వ్యాధిగ్రస్తులు వైద్యుల సూచనల మేరకు క్రమం తప్పకుండా మందులతో పాటు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని డాక్టర్ సతీష్ కుమార్ సూచించారు. ఈ కార్యక్రమం లో టీబీ సూపర్ వైజర్ సురేష్ , ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ సూపర్ వైజర్లు శోభ , మార్త , హెల్త్ అసిస్టెంట్లు గఫూర్, వేణు, ఇసాక్ అహ్మద్ పలువురు ఏఎన్ఎం లు , ఆశావర్కర్స్ తదితరులు పాల్గొన్నారు



# నామినేషన్ల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలి

## అదనపు కలెక్టర్ ఫైజాన్ హైమద్



**ఖానాపూర్ అక్టోబర్ 09 (జనం సాక్షి)**మొదటి విడత జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల నామినేషన్ల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ హైమద్ సూచించారు. గురువారం నియోజకవర్గ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. సిబ్బంది పారదర్శకత పాటించాలని, తప్పనిసరిగా సమయపాలన పాటించి హెల్ప్ డెస్క్ లో అప్రమత్తంగా ఉండాలని అన్నారు. రోజువారి నివేదికలను కలెక్టర్ కార్యాలయానికి పంపించాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ వెంట మండల ప్రత్యేక అధికారి జీవరత్నం, తాహసిల్దార్ సుజాత రెడ్డి, ఎంపీడీవో రమాకాంత్, తదితరులు ఉన్నారు.

# ఓటు హక్కు వినియోగంపై కళాజాత

**బెల్లంపల్లి, అక్టోబర్ 9, (జనంసాక్షి)**బెల్లంపల్లి మండలం చిన్న బుదే గ్రామంలో గురువారం ఓటు హక్కు వినియోగం, సీజనల్ వ్యాధులపై తెలంగాణ సాంస్కృతిక సారధి కళాజాత బృందం ఆధ్వర్యంలో కళాజాత నిర్వహించారు. ఓటు హక్కు తప్పనిసరిగా వినియోగించుకోవాలని, ఎలాంటి ప్రలోబాలకు లొంగకుండా నిజాయితీగా ఓటు వేసి నచ్చిన నాయకున్ని ప్రజాప్రతినిధిగా ఎన్నుకోవాలన్నారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల సీజనల్ వ్యాధులకు దూరంగా ఉండవచ్చని పల్లె పదాలు, జానపదాలు, గొల్ల సుద్దుల ద్వారా వివరించారు. ఈకార్యక్రమంలో కళాకారులు కొప్పర్తి సురేందర్, గొల్లపల్లి శిరీష, సల్లూరి కృష్ణయ్య, కొప్పర్తి రవీందర్, కుమ్మరి శ్రావణ్ కుమార్, బిర్పూరి శ్రీనివాస్, కాసిపేట సంతోష్, లింగంపల్లి రాజేష్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నీ పరామర్శించిన స్వచ్ఛంద సంస్థ



**నర్సంపేట. అక్టోబర్ 9 (జనం సాక్షి)** నర్సంపేట పట్టణానికి చెందిన స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు గురువారం హన్మకొండ లోని నర్సంపేట ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డి నివాసంలో పరామర్శించారు. గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యం తో మరణించిన ఎంఎల్ఏ తల్లి గారైన దొంతి కాంతమ్మ చిత్ర పటానికి పూల మాల వేసి స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంధ సంస్థల సమాఖ్య అధ్యక్షులు, కన్స్యూమర్ ఫోరమ్ జిల్లా అధ్యక్షులు గిరగాని సుదర్శన్ గౌడ్,ఏ.ఎస్.ఆర్. సంస్థ నిర్వాహకులు ఎర్రబోయిన రాజశేఖర్, స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్, ప్రతిభ సంస్థ ప్రతినిధి బోయిని వెంకటస్వామి, స్వేచ్ఛశ్రీ సంస్థ నిర్వాహకురాలు మైస వసంత, కన్స్యూమర్ ఫోరమ్ విజిలెన్స్ కమిటీ మెంబెర్ నాగెల్లి సారంగం గౌడ్,మెడికల్ స్టోర్స్ అసోసియేషన్ ప్రతినిధి కాసుల , రిటైర్డ్ ఫారెస్ట్ ఆఫీసర్ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# చే గువేరా 58 వ వర్ధంతి



**లక్షెట్టిపేట అక్టోబర్ 10 జనం సాక్షి**చే గువేరా 58 వ వర్ధంతి ఉత్సవాలు ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాలలో ఘనంగా నివాళులు అర్పించిన యుఎస్ఎఫ్ఐ మంచిర్యాల జిల్లా కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి మాట్లాడుతూ...ఎర్నెస్టో 'చే' గువేరా జన్మించాడు: జూన్ 14, 1928 ఆయన మరణించాడు: అక్టోబర్ 9, 1967 విద్యార్థి జీవితం అనేది కేవలం పాఠ్యపుస్తకాల్లోని అక్షరాలకే పరిమితం కావాల్సినది కాదు. చేగువేరా చూపిన మార్గం, ఆయన ఆలోచనల బలమే నేటి యువతకు నిజమైన ప్రేరణ. సమాజంలో అన్యాయం, అసమానతలను ఎదుర్కోవడమే విద్యార్థి బాధ్యత. మనం చదువుకుంటూ సమాజం కోసం ఆలోచించాలి, పోరాడాలి ,మార్పు తీసుకురావాలి. అలాగే ఆయన అన్నారుచే గువేరా తన చివరి శ్వాస వరకూ విప్లవం కోసం, సామాన్య ప్రజల కోసం బతికాడు. ఆయన జీవితం పుస్తకంలో చదవాల్సిన కథ కాదు మన ఆత్మలో నింపుకోవాల్సిన చైతన్యం. విద్యార్థులు ఆయనలోని ధైర్యం, అంకితభావం, సాహసాన్ని అనుభవించాలి. ప్రతి ఒక్కరిలో కూడా ఒక 'చే' ఉన్నాడు దాన్ని మేల్కొలపాలి.

# పాఠశాలల్లో ఆధార్ కేంద్రాలు :ఆధార్ స్పెషల్ డ్రైవ్



**భీమిని అక్టోబరు 9 జనం సాక్షి**ప్రభుత్వం పాఠశాలలో ఆధార్ అప్డేషన్ పెండింగ్, కొత్త ఆధార్, ఆధార్ లో తప్పుల సవరణ అవసరం ఉన్న విద్యార్థుల కోసం ఆధార్ స్పెషల్ డ్రైవ్ ని నిర్వహించింది.. అందులో భాగంగా ప్రతి మండలానికి ఓ ఆధార్ ఆపరేటర్ను నియమించింది.. భీమిని మండలం కేంద్రానికి కామెర సురేందర్ ను నియమించింది ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలో ఆధార్ అప్డేషన్ (బయోమెట్రిక్ అప్డేట్) ఆధార్లో తప్పుల సవరణ , ఆధార్ లేని వారికి కొత్త ఆధార్ పూర్తి ఉచితంగా పాఠశాలల్లోనే ఆధార్ కేంద్రాన్ని నిర్మిస్తున్నారు .. గురువారం మండల కేంద్రంలో గల ఎంపీపీ ఎస్ పాఠశాలలో ఆధార్ అప్డేట్ చేసే ప్రక్రియను మండల విద్యాధికారి పెరుగు వెంకటస్వామి పరిశీలించారు.. అనంతరం ఆధార్ ఆపరేటర్ను అభినందించారు.. పాఠశాలలోనే పూర్తి ఉచితంగా ఆధార్ సేవలు అందడంతో విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు..

# గుర్తుతెలియని వాహనం ఢీ కొని వృద్ధురాలు మృతి

**కడెం: అక్టోబర్ 9(జనం సాక్షి)** గుర్తుతెలియని వాహనం ఢీ కొని వృద్ధురాలు మృతిచెందిన ఘటన కడెం మండలంలోని కొండకూర్ గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు, ఎస్సై సాయి కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం కొండుకుర్ గ్రామానికి చెందిన మరిపెల్లి మల్లవ్వ (77) పని నిమిత్తం బుధవారం రోజున సాయంత్రం సమయంలో దాదాపు 6:40 సమయంలో రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతో ఘటనా స్థలంలో ఉన్న స్థానికులు వైద్యం చేయించినప్పటికీ తలకి బలమైన గాయం తగలడం వల్ల మరుసటి రోజు గురువారం రోజున ఉదయం మరణించగా కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కడెం ఎస్సై సాయి కిరణ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మిగతా వివరాలు తెలియజేసి ఉంది.

## పొగాకు రహిత సమాజం నిర్మించడమే మన ధ్యేయం

### పొగాకు రహిత యువతా ప్రచారం



**జనగామ (ప్రతినిధి, అక్టోబర్ 9(జనంసాక్షి):** జనగాం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె. మల్లిఖార్జున రావు జనగాం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి లోని ఎన్సిడీ క్లినిక్ ను సందర్శించి, సంబంధిత రికార్డులు, రిజిస్టర్లను పరిశీలించారు. తదుపరి, పొగాకు రహిత యువతా ప్రచారం అవగాహన కార్యక్రమం, ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి మాట్లాడుతూ పొగాకు పదార్థాల వినియోగం వల్ల క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు వస్తాయి, కాబట్టి ప్రతి ఒక్కరూ పొగాకు పదార్థాలకు చెప్పి ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం ముందుకు సాగాలని సూచించారు. అలాగే,ఈ కార్యక్రమంను ఉద్దేశించి ఈ క్రింది సూచనలను ఇవ్వడం జరిగింది. జిల్లాలో కనీసం 30 %IEC% ప్రచార కార్యక్రమాలు నిర్వహించి, పొగాకు వినియోగం వల్ల కలిగే హానికారక ప్రభావాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలి. జిల్లాలో 400 ల పాఠశాలలు/కళాశాలలు మరియు 30 గ్రామాలను పొగాకు రహిత గ్రామాలుగా ప్రకటించాలని లక్ష్యంగా పెట్టుకొన్నట్లు తెలిపారు. పొగాకు నియంత్రణ చట్టాల అమలును నిర్ధారించడానికి ప్రతి జిల్లాలో కనీసం 16 డ్రైవ్‌లు (ఎన్ఫోర్స్‌మెంట్ డ్రైవ్‌లు) నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో కనీసం ఒక శిక్షణ కార్యక్రమం నిర్వహించి, పాఠశాల ఉపాధ్యాయులు, మరియు ఫ్రంట్‌లైన్ వర్కర్లు వంటి వారికి పొగాకు నియంత్రణ చర్యలపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్సిడీ క్లినిక్ వైద్యాధికారి డాక్టర్ కీర్తన, నర్సింగ్ కాలేజీ విద్యార్థులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## బుగులోని జాతర లడ్డు,పులిహోర వేలం ముగింపు.

### కొబ్బరికాయల వేలం వాయిదా



**రేగొండ అక్టోబర్ 09(జనం సాక్షి):** మండలంలోని తిరుమలగిరి గ్రామ శివారులో వచ్చే నెల 3 నుండి 10 వ తేది వరకు 7 రోజుల పాటు జరిగే శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి వారి జాతర బ్రహ్మోత్సవాలకు వేలం పాటలు గురువారం ప్రారంభించారు.తిరుమలగిరి గ్రామ పంచాయితీ వద్ద దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ కవిత ఆధ్వర్యంలో వేలం పాటలు నిర్వహించినట్లు జాతర ఈవో బిల్లా శ్రీనివాస్ పేర్కొన్నారు.వేలంలో లడ్డు,పులిహోర కు రూ.20,8,000 లక్షలు వచ్చాయని గతేడాది కన్నా ఈ సారి రూ.5000 హెచ్చు పాట వచ్చినందున లడ్డు, పులిహోర వేలం ముగిసినట్లు ఈవో అన్నారు.కొబ్బరికాయల వేలానికి గతేడాది కన్నా తక్కువ పాటలు రావడంతో కొబ్బరికాయల వేలం పాటను వాయిదా వేసినట్లు ఈవో శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు, జాతర గౌరవ పర్యవేక్షకులు గంగుల రమణారెడ్డి,మాజీ చైర్మన్ రొంటాల వెంకటస్వామి,కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు నిమ్మల విజేందర్, జాతర అర్చకులు కుర్మాచలం వెంకటేశ్వర్లు,మాజీ ఎంపీటీసీ గంట గోపాల్,నాయకులు కట్ల మధుసూదన్ రెడ్డి,పల్నాటి శ్రీను,ఆకుతోట తిరుపతి, మంతెపురి తిరుపతి, రొంటాల రఘుపతి,అశోక్,తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన మండల స్థాయి ఎస్‌జిఎఫ్ఐ క్రీడోత్సవాల

### ఎంపికలు క్రీడోత్సవాల మానసిక ఉల్లాసం

**పెద్దవంగర అక్టోబర్ 09(జనం సాక్షి)** క్రీడోత్సవాల మానసిక ఉల్లాసం కలుగుతుంది ఎంఈఓ బుధారపు శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో స్థానిక ఉన్నత పాఠశాలలో మండల స్థాయి ఎస్ జి ఎఫ్ ఐ ఎంపికలు స్థానిక మండల విద్యాశాఖ అధికారి బుదారపు శ్రీనివాస్, ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఎంపికలు అండర్ 14 అండర్ 17 బాల బాలికలు కబడ్డీ వాలీబాల్ కోకో పోటీలలో తెలిపారు. ఇక్కడ ఆడవే కాదు జోనల్ స్థాయిలో జిల్లా స్థాయిలో రాష్ట్రస్థాయిలో పాల్గొని మన మండలానికి మంచి పేరు తేవాలని అన్నారు.ఈ కార్యక్రమం లో సురేందర్, కవిత,కంచర్ల ప్రభాకర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి కార్మికుని భార్యకు పెన్షన్ ఇవ్వాలి

**మంచిర్యాల ప్రతినిధి అక్టోబర్ 9 జనంసాక్షి.** సింగరేణి కంపెనీ లో విధులు నిర్వహించి మరణించిన కార్మికుని భార్య కు విడో పెన్షన్ ఇవ్వకుండా కార్మికుని భార్య ను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వెంటనే సింగరేణి యాజమాన్యం ఆమెకు పెన్షన్ ఇవ్వాలని సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు గజెల్లి వెంకటయ్య డిమాండ్ చేశారు.మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐబి చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం వద్ద కార్మికుడి భార్యతో కలిసి ఆయన నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ... సింగరేణి , %జపీఖీ% అధికారులు , చనిపోయిన కార్మికుని భార్య కు వెంటనే విడో పెన్షన్ ఇవ్వాలని సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం డిమాండ్ చేశారు. కరీంనగర్ జిల్లా, జమ్మికుంట లోని మారు మూల గ్రామానికి చెందిన పుల్యాల ఓదెలు అనే కార్మికుడు ట్రామర్ గా ఇందారం లోని %×,ఖ%, 1 ఇంక్లైన్ లో విధులు నిర్వహించేవాడు. అతను అనారోగ్యంతో 2001 లో గోల్డెన్ షేక్ హ్యాండ్ పెట్టుకుని అనారోగ్య కారణాల వల్ల తేదీ 27-09-2024 న మరణించాడు. పుల్యాల ఓదెలు అనే కార్మికుని భార్య అయిన పుల్యాల ఓదమ్మ తన భర్త తదనంతరం వచ్చే విడో పెన్షన్ కోసం శ్రీరాంపూర్ సింగరేణి అధికారులకు దరఖాస్తు పెట్టుకుని 5-6 మాసాలు గడుస్తున్న పెన్షన్ మంజూరు చేయక ఆఫీస్ ల చుట్టూ తిప్పించుకుంటున్నారని,అది భావ్యం కాదని వెంటనే చనిపోయిన



కార్మికుని భార్య ఓదమ్మ కు వెంటనే కోల్ మైన్స్ పెన్షన్ మంజూరు చేయాలని పేర్కొన్నారు. శ్రీరాంపూర్ సింగరేణి ఏరియా అధికారులను , గోదావరిఖని లోని అధికారులను సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం డిమాండ్ చేస్తున్నదని. లేని ఎడల శ్రీరాంపూర్ కార్యాలయం ముందు శాంతియుతంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని హెచ్చరించారు.కార్మికుని భార్య ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓదమ్మ కన్నీటి పర్యంతమై నాకు నా భర్త కు సంబంధించిన విడో పెన్షన్ వస్తేనే పూట గడుస్తుందని మాకు ఎలాంటి భూములు , ఆస్తి పాస్తులు లేవని నాకు వెంటనే విడో పెన్షన్ వచ్చే విధంగా కృషి చేయాలని మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘాన్ని ఆశ్రయించడం జరిగిందని తెలిపారు .

# నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

**వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 9 (జనంసాక్షి):** స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసిన షెడ్యూల్ ను అనుసరిస్తూ వరంగల్ జిల్లాలో తొలి విడత ఎం.పీ.టీ.సీ, జెడ్.పీ.టీ.సీ స్థానాలకు రిటర్నింగ్ అధికారులు గురువారం నోటిఫికేషన్ లు జారీ చేసి, నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. వరంగల్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని 5 మండలాలైన గీసుగొండ, సంగె%శీ%, పర్వతగిరి, వర్ధన్నపేట, రాయపర్తి, జెడ్పీటీసీ స్థానాలతో పాటు, పై మండలాల పరిధిలోని 64 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ నేపధ్యంలో గీసుగొండ ,మండల కేంద్రం లోని ఎం.పీ.డీ.ఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం ఆకస్మికంగా సందర్శించి, అందుబాటులో ఉన్న సదుపాయాలు, అవసరమైన అన్ని ఏర్పాట్లను పరిశీలించారు. హెల్ప్ డెస్క్, వీడియోగ్రఫీ, పోలీస్ బందోబస్తు తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, సపోర్టింగ్ స్టాఫ్ సరిపడా ఉన్నారా అని ఆరా తీశారు. నోటీసు బోర్డులపై ప్రదర్శించిన నోటిఫికేషన్ పత్రాలను తనిఖీ చేశారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని, నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను కూడా రిజిస్టర్ లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. దాఖలైన నామినేషన్లకు సంబంధించిన అఫిడవిట్ లను ఏ రోజుకు ఆ రోజు నోటీసు బోర్డులపై ప్రదర్శిస్తూ, జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు



పంపించాలని ఆర్.ఓలకు సూచించారు. ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, నామపత్రాలు దాఖలు చేసే విషయంలో అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా, పై అధికారులను సంప్రదించవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్తు సీఈఓ రామిరెడ్డి, ఎంపిడిఓ కృష్ణ వేణి, తహసీల్దార్ రియజోద్దీన్ స్థానిక అధికారులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ సంక్షేమ బోర్డును కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నది




**నల్లబెల్లి, అక్టోబర్ 0 9 (జనంసాక్షి):** భవన నిర్మాణ సంక్షేమ బోర్డును కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని, అందుకు కార్మికులంతా కలిసికట్టుగా పోరాడాలని ఐఎఫ్టియు జిల్లా కోశాధికారి గొర్రె ప్రదీప్ అన్నారు. గురువారం మండలంలోని నారక్కపేట గ్రామంలో భవన నిర్మాణ కార్మిక సంఘం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అతను మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు పథకాలను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పచెప్పడం బాధాకరమన్నారు. వ్యవసాయ రంగం తర్వాత అత్యధిక మందికి ఉపాధిని కల్పించేది భవన నిర్మాణ రంగం మాత్రమేనని తెలిపారు. అలాంటి భవన నిర్మాణ రంగంలో కనీస వసతులు లేక అనేక మంది కార్మికులు ప్రమాదాల బారినపడి మృతి చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల సౌకర్యాల కోసం సంక్షేమ బోర్డులో వేల కోట్లు ఉన్నప్పటికీ వాటిని ఖర్చు పెట్టే నాథుడే లేడని ఆరోపించారు. సంక్షేమ చట్టాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడంలో విఫలం చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగబద్ధంగా పరిపాలనను కొనసాగిస్తామని చెప్పి తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత దానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నా పాలకుల మోసపూరిత విధానాలను గుర్తించాలని తెలిపారు. సమ్మెలు, పోరాటాలు చేసైనా భవన్ నిర్మాణం సంక్షేమ బోర్డును కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మెరుగు మల్లయ్య, చెనమల్ల మొగిలి, పెసరి కుమారస్వామి, కోడూరి రాజు, కుసుంబ రాజేందర్, కావటి శీను, కృష్ణంరాజు, కొమ్మాలు, శ్రీధర్ పాల్గొన్నారు.

# గ్రూప్-2లో రాష్ట్రస్థాయిలో 196వ ర్యాంక్ సాధించిన రంజిత్‌కు ఘన సన్మానం

- తల్లి కష్టమే తాలూకు బలం.. గట్ల నర్సింగాపూర్ యువకుడి విజయం

**భీమదేవరపల్లి, అక్టోబర్ 09 (జనం సాక్షి) :** తండ్రి లేకపోయినా తల్లితో కలిసి వ్యవసాయంలో కష్టపడుతూ ఉన్నత స్థాయిని చేరుకున్న యువకుడు మధ్యల రంజిత్.స్వీయ శ్రమతో గ్రూప్–2 పరీక్షల్లో రాష్ట్ర స్థాయిలో 196వ ర్యాంక్ సాధించి ఎక్సైజ్ ఎస్సైగా ఎంపికయ్యాడు.ఈ సందర్భంగా గ్రామంలో ఘనంగా సన్మానించారు. ప్రస్తుతం రంజిత్ గ్రూప్–4లో మెడికల్ శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. ఉద్యోగం చేస్తూనే కష్టపడి చదివి సత్తా చాటిన రంజిత్‌ను గ్రామ ప్రజలు ఆదర్శంగా తీసుకోవాలని యువజన నాయకుడు బొల్లంపల్లి రాజు పేర్కొన్నారు. గ్రామస్తులు,మహిళలు పెద్ద ఎత్తున హాజరై రంజిత్ కు శుభాకాంక్షలు తెలుపుతూ భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశీర్వదించారు. బొల్లంపల్లి రాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు గుర్రపు రాజేశం, పెద్దబోయిన శ్రీనివాస్,



పెద్దబోయిన తిరుపతి,బానోత్ గంగయ్య, కాసానగొట్టు సురేష్, అంబాల రాజ్‌కుమార్, మంతెన అశోక్, రచ్చ రాజ్‌కుమార్,సంఘ ప్రవీణ్,పొన్న విజయ్, సాయి, బరిగ సంపత్, లౌడియా శ్రీకాంత్,బానోత్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణలో నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల ప్రతినిధి అక్టోబర్ 9 (జనంసాక్షి) :** సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నిర్వహణలో నిబంధనలను కచ్చితంగా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం మంచిర్యాల జిల్లాలోని మందమర్రి, తాండూర్, బెల్లంపల్లి మండల కేంద్రాలలో గల మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాలను సందర్శించి నామినేషన్ల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ... ఎన్నికల సంఘం విడుదల చేసిన కార్యచరణ ప్రకారం నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, ఉపసంహరణ, పోలింగ్, కౌంటింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, అర్హత గల ప్రతి ఒక్కరూ ఎన్నికలలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణ ఎన్నికల సంఘం ఆదేశాలకు లోబడి చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ అధికారుల పల్లెబాట

**బెల్లంపల్లి, అక్టోబర్ 9 (జనంసాక్షి) :** బెల్లంపల్లి నియోజకవర్గం కన్నెపల్లి మండలం దాంపూర్ గ్రామంలో గురువారం విద్యుత్ అధికారులు పల్లెబాట కార్యక్రమం నిర్వహించారు. విద్యుత్ వాడకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వినియోగదారులకు వివరించారు. విద్యుత్ పొదుపుతో పాటు ఇంటికి సరైన ఎర్తింగ్, నాణ్యమైన ఎలక్ట్రికల్ పరికరాలను ఏర్పాటు చేసుకోవాల్సిందిగా సూచించారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన దిశగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఈ రాయ నర్సు, సబ్ ఇంజనీర్ రాహుల్, లైన్స్మెక్టర్ రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# 42వ డివిజన్‌లో ఓటు చోరీపై సంతకాల సేకరణ

**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 09 (జనం సాక్షి) :** కాంగ్రెస్ పార్టీ అధినాయకులు రాహుల్ గాంధీ గారు ఓటు చోరీ పై దేశవ్యాప్తంగా ఉద్యమిస్తున్నారని దీనిని ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఇందులో ప్రజలందరినీ భాగస్వాములను చేస్తున్నారని 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ అన్నారు. గురువారం రంగసాయిపేటలోని బొడ్రాయి సెంటర్ వద్ద ఓటు చోరీ పై సంతకాల సేకరణ కార్యక్రమాన్ని కార్పొరేటర్ తోపాటు మాజీ కార్పొరేటర్ కేడల పద్మ జనార్ధన్, పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించినారు ఈ సందర్భంగా చందన పూర్ణచందర్ మాట్లాడుతూ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ మురళీధర్ రావు ఆదేశం మేరకు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నవీన్ రాజ్ సూచన మేరకు 42వ డివిజన్ రంగసాయిపేటలో ఓటు చోరీపై సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. ఓటు చోరీపై ప్రజల నుండి మంచి స్పందన లభిస్తున్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కేడల పద్మ జనార్ధన్, డివిజన్ అధ్యక్షులు



సాంబేశం, డివిజన్ నాయకులు లిబొలుగొడ్డు అనిల్, జింక రమేష్, కర్ర కుమార్, మజ్జిగ తిరుమల్, వనం వేణు, శంకేసి అనిల్, ఆవునూరి కుమార్, విలాసాగరం శ్రీనివాస్, పాలకుర్తి సుమన్, బండ్ల ప్రవీణ్, మునుకుంట్ల చంద్రమౌళి, సయ్యద్ బషీర్, విలాసాగరం సంధ్య, కందగట్ల మమత, చిట్ల హేమలత, కానుకంటి పద్మ, బక్కీ కల్పన, బజ్జూరి నిర్మల, వనం లావణ్య, దామెరుపుల రజిత, చిట్ల సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**భీమదేవరపల్లి, అక్టోబర్ 09 (జనం సాక్షి) :** మండలంలోని మంగళపల్లి స్టేజీ వద్ద గురువారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి దుర్మరణం చెందాడు. స్థానికుల సమాచారం మేరకు, మండలంలోని పల్లె గ్రామానికి చెందిన గొర్ర వెంకటయ్య (57) గురువారం సాయంత్రం ఓ కారు ఢీకొట్టింది. ఈ ఘటనలో వెంకటయ్య అక్కడికక్కడే మృతి చెందాడు.ఘటన స్థలాన్ని వంగర పోలీసులు పరిశీలించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# హైకోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంప పెట్టు

**స్టేషన్ ఘన్పూర్, అక్టోబర్ 09 ( జనం సాక్షి ) :**



హైకోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటి దని బిజెపి అనుబంధ బిసి సంఘం జిల్లా నాయకుడు మందపురం సతీష్ అన్నారు. మండలంలోని ఇప్పగూ డెంలో ఆయన మాట్లాడుతూ బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు అంటూ యావత్ బీసీ కులాలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం నిజంగా చిత్తశుద్ధి ఉంటే 42 బీసీ రిజర్వేషన్లలో ముస్లింలను తొలగించి 56 శాతం ఉన్న మా బీసీ కులాలకు మాత్రమే 42 శాతం రిజర్వేషన్ ప్రకటిస్తే బిజెపి పార్టీ కేంద్ర మంత్రులు, ఎమ్మెల్యే లు, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, నాయకులు అందరూ మీకు మద్దతుగా నిలబడటానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు.కానీ ఎన్నికలకు పోయే ధైర్యం లేక బీసీ కులాలను తప్పుద్రోవ పట్టించడమే అవుతుందని, బీసీ కులాలపై లేని ప్రేమను చూపిస్తున్నట్టు నటిస్తున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కులాలలోని చిన్న చితక కులాలకుకూడా42శాతం రిజర్వేషన్ ఇచ్చే దమ్ముందా ఆలోచించాలని అన్నారు .

# కేటీఆర్‌తో జిఎస్ఆర్



**బచ్చన్నపేట అక్టోబర్ 9 (జనం సాక్షి) :** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పెంచిన ఆర్టీసీ బస్సుల చార్జీలను తక్షణమే రద్దు చేయాలని బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన చలో బస్ భవన్ కార్యక్రమానికి మాజీ ఐటీ మంత్రి బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు తో బచ్చన్నపేట మండలం సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షులు గంగం సతీష్ రెడ్డి ఛలో బస్ భవన్‌కు మద్దతుగా కేటీఆర్ తో కలిసి వెళ్లారు.

# బాలింతలు సమతుల్య ఆహారం తీసుకోవాలి

**సిడిపిఓ శ్రీలత**



**ఖానాపూర్ అక్టోబర్ 09 (జనం సాక్షి) :** గర్భిణీ స్త్రీలు, బాలింతలు, తల్లులు సమతుల్య ఆహారం తీసుకోవాలని ఇన్చార్జి సిడిపిఓ శ్రీలత సూచించారు. గురువారం పట్టణంలోని రాజీవ్ నగర్ అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన పోషణ మాసం వారోత్సవాల సందర్భంగా ఆమె మాట్లాడారు. గర్భిణి స్త్రీలు అంగన్వాడి కార్యకర్త సూచనలు పాటించి ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనివ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శ్యామల, అంగన్వాడి టీచర్ ఆర్.విజయ, తదితరులు పాల్గొన్నారు.

# చల్లా సుధీర్ రెడ్డి సహకారంతో తాటికొండకు బ్యాంకు మంజూరు

**స్టేషన్ ఘన్పూర్, అక్టోబర్ 09 ( జనం సాక్షి ) :** స్టేషన్ ఘన్పూర్ మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి, తాటికొండ గ్రామ మాజీ సర్పంచ్ చల్ల ఉమా సుధీర్ రెడ్డి సహకారంతో మండలంలోని తాటికొండ గ్రామానికి తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ మంజూరు కావడం జరిగింది. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజల కోరిక మేరకు బ్యాంక్ అధికారులతో మాట్లాడి బ్యాంకును మంజూరి చేయించడం జరిగింద ని తెలిపారు. త్వరలోనే బ్యాంకు ను ప్రారంభిస్తారని తెలిపారు. గ్రామానికి ఎలాగైనా బ్యాంకు తీసుకురా వాలని గట్టి పట్టుదలతో కృషి చేసిన గ్రామ మాజీ సర్పంచ్ చల్లా ఉమాసుధీర్ రెడ్డిని ,స్టేషన్ఘన్పూర్ మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డిని గ్రామ ప్రజలు అభినం దించారు.



# చెరుపల్లి గౌడ గ్రామ కమిటీ ఎన్నిక



**మంగపేట అక్టోబర్ 09 (జనంసాక్షి) :** మండలంలోని చెరుపల్లి గ్రామంలో గౌడ కులస్తుల ఆధ్వర్యంలో గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. గురువారం శ్రీ కోదండ రామాలయం ఆవరణంలో గౌడకులస్తులు సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని నూతన కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడిగా (పెద్దమనిషి) బొంబోతుల సత్యం గౌడ్ , ఉపాధ్యక్షుడిగా గాజుల పవన్ కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా గంట చిట్టిబాబు గౌడ్, కార్యదర్శిగా బత్తిని నాగేష్ గౌడ్, కోశాధికారులుగా రామగాని నరేందర్ గౌడ్, లగ్గ త్రివిక్రమ్ గౌడ్ , గౌరవ సలహాదారులుగా గాజుల లక్ష్మయ్య గౌడ్, ముక్కెర నర్సయ్య, బూర శ్రీనివాస్, గంధం వెంకటేశ్వర్లు, ఒరగంటి నాగేష్ గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.